# ప్రతిపక్షం
www.prathipaksham.in

గురువారం 06.11.2025 Published From Hyderabad

@prathipaksham prathipaksham tv telugu

# పథకాల అమలు.. రేవంత్ రెడ్డి తోనే సాధ్యం



- జూబ్లీహిల్స్ఉప ఎన్నికలోనూ.. బీఆర్ఎస్ కు ప్రజలు మరోసారి బుద్ధి చెప్పతారు
- బీఆర్ఎస్ పార్టీ నేతలు పగటి కలలు కంటున్నారు
- బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- ఎన్నికల ప్రచారంలో మంత్రి జూపల్లి కృష్ణారావు..

ప్రతిపక్షం, సిటి బ్యూరో

**నవంబర్ 5:** ప్రజల అకాంక్షలను అనుగుణంగా సీయం రేవంత్ రెడ్డి పరిపాలన కోనసాగిస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కోనసాగాలంటే కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మంత్రి జూపల్లి కృష్ణారావు తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఉప ఎన్నికపై ప్రత్యేక దృష్టి సారించిన జూపల్లి... కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎర్రగడ్డ డివిజన్ లో బోరబండలోని సాయిబాబా నగర్ లో బుధవారం నవీన్ యాదవ్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వృద్ధులను, మహిళలను అప్యాయంగా పలుకరిస్తూ... అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ... హస్తం గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్ని ఇబ్బందులు ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని అన్నారు. ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు పగటి కలలు కంటున్నారని, కేటీఆర్ కు కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు లేదని, అడ్డగోలుగా రాష్ట్రాన్ని నిలువునా దోచుకుని బాకీ కార్డు పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ఖజానాను లూటీ చేసిన కేసీఆర్ కుటుంబమే రౌడీ కుటుంబమని మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తే.. పునీతులా.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికల బరిలో ఉంటే రౌడీ షీటర్లు అంటారా అని నిలదీశారు. దోచుకున్న డబ్బుతో విచ్చలవిడిగా ఎ న్నికల్లో ఖర్చు చేస్తున్నారని, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ప్రజా వ్యతిరేఖ బీఆర్ఎస్ పార్టీని అడుగడుగునా నిలదీయాలని కోరారు. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.